News Item

దేశంలో ఏ ప్రభుత్వమూ ఇవ్వని ప్రాధాన్యత తెలంగాణ ప్రభుత్వం అడవులకు ఇస్తోంది

తెలంగాణకు హరితహారం ద్వారా పచ్చదనం పెంపు మనందరి సామాజిక బాధ్యత

అటవీశాఖ ప్రధాన కార్యాలయం అరణ్య భవన్ లో ఉత్సాహంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు.

దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వమూ ఇవ్వని ప్రాధాన్యత అడవులకు, పచ్చదనం కోసం తెలంగాణ ప్రభుత్వం ఇస్తోందని, అందులో అటవీ శాఖ భాగస్వామ్యం కావటం గర్వకారణం అన్నారు అటవీ సంరక్షణ ప్రధాన అధికారి పీ.కే. ఝా. ఇటీవల గజ్వేల్ సమీపంలో అటవీ ప్రాంతంలోకి వచ్చి ముఖ్యమంత్రి కే.చంద్రశేఖరరావు గడపటం కూడా అరుదైన విషయం అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా అరణ్య భవన్ లో జాతీయ జెండా ఆవిష్కరణ లో అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

తెలంగాణ అభివృద్ధి, ఆరోగ్య రాష్ట్ర సాధనలో అటవీ శాఖ ప్రాధాన్యత అధికారులకు, సిబ్బందికి మంచి గుర్తింపు తీసుకువస్తోందని, ఇదే ఉత్సాహంతో పనిచేసి హరితహారం, అటవీ పునరుజ్జీవన చర్యలు, అటవీ భూములు, వన్యప్రాణి సంరక్షణ చేపట్టాలని పిలుపునిచ్చారు. మంచి పనితీరు కనపర్చిన 45 మంది ఉద్యోగులు, సిబ్బందికి ఉన్నతాధికారులు ప్రశంసాపత్రం, ప్రోత్సాహకం అందించారు.